www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 5 అక్టోబర్ 2024

5

కాకినాడ

ఆర్‌డిఒగా మల్లిబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కాకినాడ

ఎపి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం డిప్యూటీ సిఇఒగా పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ ఆర్‌డిఒగా ఎస్.మల్లిబాబు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్‌ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ మండలాల్లో తహశీల్దార్‌గా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారిగా, పెద్దాపురం ఆర్‌డిఒగా, సెట్రాజ్ సిఇఒగా పని చేసిన అనుభవంతో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.

ఉచిత ఇసుక కోసం ఆందోళనలు

కూటమి పార్టీలు గత ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీ తక్షణం అమలు చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ స్థానిక కలక్టరేట్ వద్ద ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక లభించక, ధర పెరిగిపోయి, విచ్చలవిడి అవినీతి వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని, పలు కారణాలతో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారన్నారు. ఉచితంగా ఇసుక ఇస్తామని హామీ ఇచ్చి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, వందరోజుల పాలనలో చూస్తే ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేకచోట్ల ఇసుక లభించడం లేదన్నారు. రవాణా ఛార్జీలు, ఇతర పేర్లు చెప్పి ఇసుక రేట్లు తగ్గించలేదన్నారు. కొన్నిచోట్ల మరింత పెరిగాయన్నారు. ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు పలుచోట్ల ఇసుకపై పెత్తనం చేస్తున్నారన్నారు. ఇసుక కొరత, అధిక రేట్ల వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కొరవడుతోందని, ఇళ్ల నిర్మాణాలు చేసుకునే చిన్న మధ్య తరగతి వర్గాలపై భారం పడుతోందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు డి.శేషబాబ్జి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెఎస్.శ్రీనివాస్, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, పలివెల వీరబాబు, పెద్దింశెట్టి రామకృష్ణ, సిహెచ్.రాజ్ కుమార్, సిహెచ్.అజయ్ కుమార్, ఎంవి.రమణ, టి.రాజా, సిహెచ్.రమణి, కె.సత్తిరాజు, ఎ.ఏడుకొండలు, సిహెచ్.పద్మ, గుత్తుల రామకృష్ణ, హరినాథ్, విశ్వనాథ్, కె.వీరబాబు, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో..

తాళ్లరేవులో..

యు.కొత్తపల్లిలో..

పెద్దాపురం సిపిఎం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ నువ్వుల గుంట వీధి, మేదర వీధి, శివాలయం వీధి, సినిమా సెంటర్ మీదుగా ఆర్‌డిఒ కార్యాలయం చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాస్, కేదారి నాగు, వడ్డి సత్యనారాయణ, పాసిల రమణ, తైనాల శ్రీను, గొల్ల బాబు, చింతల సత్యనారాయణ, విష్ణు, సూర్యనారాయణ, ఇబ్రహీం, భూసారి శ్రీను, బాషా, హరిబాబు, శివ, గడిగట్ల సత్తిబాబు, కె.వీరబాబు, ముమ్మన శ్రీను, వాసంశెట్టి ఏసు, గంగాధర్, డి.కృష్ణ, మడికియ్య, రమేష్, సత్యనారాయణ, వీర్రాజు, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

సామర్లకోట తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కరణం ప్రసాదరావు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి విప్పర్తి కొండలరావు, నాయకులు కరణం గోవిందరావు, సురేష్, పసుపులేటి వీరబాబు, కరణం ఏడుకొండలు, తుంపాల శ్రీను, సిహెచ్ మహేష్ పాల్గొన్నారు.

పిఠాపురం సిపిఎం, భవన నిర్మాణ కార్మిక సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిటికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కన్వీనర్ కె.చిన్న మాట్లాడారు. నాయకులు కోనేటి రాజు, నాగేశ్వరరావు, మణి, దేగల సత్యనారాయణ, కె.రమణ, జి.వీరబాబు, గోపాలకృష్ణ, సూర్యనారాయణ, రాజేష్, సూర్య చక్రం, సతీష్, రాజేష్, గోపాలకృష్ణ, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. తహశీల్దారు చిన్నారావుకు వినతిపత్రం అందించారు. సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి మాట్లాడారు.

కాకినాడలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

పెద్దాపురంలో..

కెవి.సత్యనారాయణ, కాళ్ల నాగేశ్వరరావు, సిహెచ్.సాంబశివ కుమార్, ఎ.వాసు, కె.వెంకటరమణ, ఎం.లోవరాజు, గుర్రాల వెంకట సుబ్బిరెడ్డి, చీకట్ల పద్మారావు ఉన్నారు.

గొల్లప్రోలు సిపిఎం, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కె.చిన్న, సిఐటియు నాయకులు నందీశ్వరరావు, పెద్దిరెడ్డి రమణ, టి.రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి.ఆనందరావు, డి.రాంబాబు, శ్రీను, ఉలవల కొండ, టి.రాంబాబు, డి.త్రిమూర్తులు పాల్గొన్నారు.

తాళ్లరేవు రూరల్ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. డిటి సూరిబాబుకు వినతి పత్రం అందజేశారు. సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చల రాజబాబు, వడ్డి ఏడుకొండలు, విప్పర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గండేపల్లి సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తహశీల్దారు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రావతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరెడ్డి, ఎన్.మల్లేష్ కార్మికులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను మెరుగుపరిచే బోధన అవసరం

ప్రజాశక్తి-కోటనందూరు

విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగు పరిచే విద్యా బోధన అవసరమని హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో అంతరాష్ట్ర బాలికల కబడ్డీ, వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించినా తెలివైన వారే అన్నారు. ఆడపిల్లలు తలొంచేలా కాక అన్యాయం జరిగినపుడు తిరగబడేలా ఉండాలని, ఆత్మ విశ్వాసం ఆటల ద్వారా పెరుగుతుందని తెలిపారు. ఇవి ఉపాధ్యాయులు, కోచ్‌లు విద్యార్థులకు నేర్పాలని సూచించారు. చదువు, క్రమశిక్షణ, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంస్థాగత నైపుణ్యాలు నేర్పే విద్యాలయాలలో శ్రీ ప్రకాష్ ఒకటని ఆమె తెలిపారు. 3 రోజుల నుండి సుదూర ప్రాంతాల నుండి గెలుపే లక్ష్యంగా ఆడి గెలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

గెలుపొందిన విద్యార్థులతో హోమ్ మంత్రి అనిత

విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ క్రీడలకు చదువుతో పాటు ప్రాధాన్యమిస్తున్న విద్యార్థినులు మంచి శారీరక దడత్వంతో పాటు మానసిక ధైర్యం పొందడం ఈ ఆటల పోటీల ద్వారా సాధ్యమవుతుందని తెలపారు. అనంతరం విద్యాసంస్థల అధినేత సిహెచ్‌వికె.నరసింహారావు హోమ్ మంత్రి వంగలపూడి అనితను ఘనంగా సన్మానించారు.

'మన గ్రామం-మన సుభాష్'తో అభివృద్ధి

ప్రజాశక్తి-కాజులూరు

మన గ్రామం మన సుభాష్ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మంజేరు, శీల, సెలపాక, తణుకువాడ, డేగలపేట గ్రామాల్లో మంత్రి సుభాష్ పర్యటించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ మన ఊరు మన సుభాష్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక నాయకులు పని చేయడం, గ్రామస్థాయి సమస్యలను గుర్తించడం, పరిష్కారం చూపడం ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిద్వారా స్థానిక సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ఒక కమిటీ ఏర్పాటు ద్వారా ప్రధాన సమస్యలు గుర్తించి వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా పనులను ప్రారంభించిన గొల్లపాలెం కుయ్యేరు రోడ్డు వల్ల మండల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రామచంద్రపురం నియోజవర్గంలో ఎటువంటి అభివృద్ధీ చూపలేకపోయారన్నారు. గ్రామ కమిటీలు సూచించిన పనులను అధికారులు ప్రాధాన్యతా క్రమంలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ, సెలపాక సర్పంచ్ పోతు గనిరాజు, మంజేరు ఎంపిటిసి సభ్యుడు గండి మణికంఠ, చుండ్రు వీర్రాజు చౌదరి, పోతురాజు భీమారావు, కూనపురెడ్డి శివ, డేగల వెంకట సతీష్, మాధవరపు చంద్రశేఖర్, కూటమి నాయకులు పలు శాఖల అధికారులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శీలలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

టిడిపి నేత కన్నబాబుకు ఎంఎల్‌ఎ నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు చిటికెల కన్నబాబు ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకోడంతో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ కన్నబాబును శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీరి వెంట పోతుల మోహనరావు, వెలమాటి కాశి, ఇప్పర్ల బాబీ, సుంకపల్లి రమేష్, పైల వెంకన్న, ఆళ్ల సత్తిబాబు పాల్గొన్నారు.

నేడు యు.కొత్తపల్లి మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నారాయణరావు తెలిపారు. ఎంపిపి కారే సుధా అధ్యక్షతన నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు తప్పక హాజరు కావాలని తెలిపారు. మండలంలో నిర్వహిస్తున్న, నిర్వహించబోయే పనులకు సంబంధించి పూర్తి నివేదికతో అధికారులు హాజరవ్వాలని, లేనిపక్షంలో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పస్తులు

ప్రజాశక్తి-కాకినాడ

విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులు దసరా పండుగ రోజుల్లో కూడా పస్తువులతో గడపాల్సి వస్తోందని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి బకాయి వేతనాలు ఇవ్వాలని శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రతినెలా 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, ఎంటిఎస్, హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులర్ చేయాలని 21 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేశారని తెలిపారు. అప్పటి ప్రతిపక్ష పార్టీ నేతలుగా చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికరంలోకి రాగానే సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినా కూడా ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. వినాయకచవితి, దసరా పండగలలో కూడా పిల్లలకు మంచి దుస్తులు కొనడానికి కూడా అప్పులు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్రం నుండి నిధులు విడుదలైనా రాష్ట్రంలో అధికారుల సమన్వయ లోపం కారణంగా ఈ పరిస్థితులు ఉద్యోగులకు ఎదురవుతున్నాయని తెలిపారు. సమగ్రశిక్ష ఉన్నతాధికారులుగా గత ప్రభుత్వ హయాంలో పని చేసినవారే నేటికీ కొనసాగడం, అప్పటి పరిస్థితులే నేటికీ కొనసాగడంపట్ల ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేస్తోందన్నారు. తక్షణమే ప్రభుత్వం కలుగజేసుకుని సమగ్రశిక్షా ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం స్పందించకపోతే మరో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్ధపడాలని ఉద్యోగులకు సూచించారు.

సమస్యలపై మున్సిపల్ ఉపాధ్యాయుల దీక్ష

ప్రజాశక్తి-కాకినాడ

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక డిఇ కార్యాలయం వద్ద శుక్రవారం ఉపాధ్యాయులు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సత్యాగ్రహ దీక్షలో యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు కల్పించాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఎంఇఒ ప్రమోషన్స్ కల్పించాలని, సమాంతర మీడియంలు కొనసాగించాలని, జిఒ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాకినాడ అర్బన్ ఎంఇఒ చెవ్వూరి రవికి వినతిపత్రం అందించారు. బి.రవి శ్రీనివాస్ సత్యాగ్రహ దీక్షా శిబిరానికి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి వజ్రపు మహేష్, రాష్ట్ర కౌన్సిలర్ బి.ధర్మరాజు సత్యాగ్రహ దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వరహాలబాబు ఆహ్వానం పలికారు. సత్యాగ్రహ దీక్షలో సిహెచ్‌వి.రమణ, వాడపర్తి శ్రీనివాస్, వజ్రపు మహేష్, బి.రవి శ్రీనివాస్, డాకోజు మల్లిఖార్జునుడు, జి.రాజబాబు, ఎ.పాపారావు, డిజిఎస్‌విజి.వీరబాబు, వి.నరేంద్ర పాల్గొన్నారు. హెచ్‌ఎంల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెవ్వూరి రవి, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తోట సీతారామయ్య సంఘీభావం తెలిపారు. కె.మారుతి కృష్ణమూర్తి, మీసాల వెంకటేశ్వరరావు, అఫ్సర్ జాహా, బి.భువనేశ్వరి, ఇమ్మాన్యుయేల్, సిహెచ్.ఆశీర్వాదాం, జె.రాంబాబు, కె.చంద్రారెడ్డి, కె.దుర్గా శ్రీనివాస్, బి.వరప్రసాద్, కె.సువర్ణరాజు, బూడిద శ్రీనివాస్, కాదా జానకి రామ్, వనుము నాగ ప్రసాద్, పందిరి వెంకటేశ్వర రావు, బి.విష్ణుమూర్తి, కొప్పిశెట్టి వెంకట్, ఎం.రాజశేఖర్, బివివి. సత్యనారాయణ, డివి.రమణ, జి.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

తాత్కాలిక వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పెద్దాపురం

కాండ్రకోటలోని ఇటీవల ఏలేరు వరదల్లో కొట్టుకుపోయిన ఏలేరు దబ్బ కాలువ బ్రిడ్జి స్థానే తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణానికి శుక్రవారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప శంకుస్థాపన చేశారు. ఈ బ్రిడ్జి కూలిపోవడం వల్ల మండల పరిధిలోని జె.తిమ్మాపురం, కాండ్రకోట మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల్లో పండించిన పంటలు కూడా ఇంటికి తీసుకువచ్చేందుకు ఈ బ్రిడ్జి ప్రధానమైనది. ఏలేరు వరదలను పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే చినరాజప్పకు ఆ ప్రాంత రైతులు చేసిన విజ్ఞాపన మేరకు ఈ తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

సొసైటీ ఎన్నికలపై జనసేన, టిడిపి రాజీ

ప్రజాశక్తి-పిఠాపురం

పిఠాపురం అర్బన్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో మొదట్లో కూటమిలోని పార్టీలు జనసేన, టిడిపి నాయకులు వేర్వేరుగా పావులు కదిపినా అధినాయకత్వం జోక్యంతో ఉన్న స్థానాలు చెరి సగం పంచుకోవాలని నిర్ణయించారు. చైర్మన్ జనసేనకు, వైస్ చైర్మన్ టిడిపికి ఇవ్వాలని అధిష్టానం ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్టు స్థానిక మున్సిపల్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ పంతం నానాజీ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసులు తెలిపారు. ఐదు స్థానాలకు మూడు జనసేనకు, రెండు టిడిపికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులుగా విల్లా వెంకట నాగేశ్వరరావు, చెల్లుబోయిన ప్రమీల, అద్దంకి వెంకట రమణ, అరిగెల ప్రసాదరావు, మేళం రామకృష్ణ పోటీలో ఉన్నారన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎంఎల్ నానాజీ, నాయకులు

ఎంఎల్‌సి ఓటరు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -సామర్లకోట

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో రానున్న ఎంఎల్‌సి ఎన్నికలకు సంభందించి పట్టభద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్టు తహసీల్దార్ కె.చంద్రశేఖర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య తెలిపారు. ఇప్పటికే ఓటరు నమోదుకు దరఖాస్తులు వస్తున్నట్టు చెప్పారు. దరఖాస్తు చేసుకునే పట్టభద్రులు వారి డిగ్రీ పట్టా లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్‌లతో పాటు ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డుల కాపీలపై గెజిటెడ్ అధికారి సంతకంతో అందించాలని వారు తెలిపారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కార్టూ'నిజం'



వన్యప్రాణుల సంరక్షణ అవసరం

ప్రజాశక్తి-కాకినాడ

పర్యావరణ పరిరక్షణతోనే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమని ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్.ప్రసాద్ అన్నారు. ఎపి అటవీశాఖ అధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం స్థానిక వివేకానంద పార్క్ ఆవరణలోని శాఖా గ్రంథాలయం, వివేకానంద ఉద్యానవనంలో జిల్లా స్థాయిలో సహజీవనం ద్వారా వన్యప్రాణుల సంరక్షణ అనే అంశంపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 4వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న 34 పాఠశాలలు, కళాశాలల నుంచి 286 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో ప్రసాద్ మాట్లాడుతూ జీవావరణ వ్యవస్థలలో సమతుల్యత ఉన్నప్పుడే జీవుల మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఏదైనా ఒకజాతి నశించిపోయిందంటే ఆ జాతి (ప్రాణి) మీద ఆధారపడే ఇతర జాతులు (వన్యప్రాణులు) కూడా నశించిపోయే ప్రమాదం ఉందన్నారు. అలా జీవవైవిధ్యంపై కూడా దాని ప్రభావం చూపిస్తుందని తెలిపారు. యుఎన్‌డిపి జిల్లా సమన్వయకర్త శ్రీహర్ష మాట్లాడుతూ సృష్టిలో ప్రతి జీవికీ ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. అడవులు కార్బన్ సిన్క్ టాంక్‌లా పని చేస్తూ మన దేశంలో విడుదల అయ్యే గ్రీన్ హౌస్ వాయువులో 11 శాతం నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణం బాగుండాలంటే చెట్లను పెంచడం, అడవులను కాపాడుకోవడం అందరి బాధ్యతని తెలిపారు. ప్రతి ఒక్కరు బాల్య దశ నుండే అడవుల పెంపకం వంటి వాటిపై అవగాహన పెంచుకొని తర్వాతి తరానికి వాటిని అందించి వన్యప్రాణులను కాపాడుకోవాలని విద్యార్థులను, తల్లిదండ్రులను, పర్యావరణ ప్రేమికులను కోరారు. బాలవేదిక కన్వీనర్ నోరి బల రామకష్ణ వన్యప్రాణులపై క్విజ్ కార్యక్రమం, పర్యావరణ గీతాలు, పిల్లి గోవిందరాజులు వన్యప్రాణులపై పప్పెట్రీ, ప్రముఖ ఇంద్రజాలకుడు వివిఎస్‌వి రమణ మూర్తి పర్యావరణ ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. లైబ్రేరియన్ ఎం.శ్రీనివాసరావు, వైల్డ్ లైఫ్ బయాలజిస్ట్ డి.మహేష్ బాబు, ఎస్.వీరభద్రరావు, కె.ధనుంజయరావు, కె.మహేష్, సుభాని, జి.గోపి నాగేంద్ర, పి.సంధ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డిప్యూటీ సిఎం పవన్ వైఖరి అభ్యంతరకరం

ప్రజాశక్తి-కాకినాడ

ఎన్నికలకు ముందు మతాల ప్రస్తావన లేని రాజకీయాలు చేస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చి బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మత రాజకీయాలు చేయడం దుర్మార్గం అని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.సురేష్ కుమార్, కె.సింహాచలం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మంత్రిగా రాజ్యాంగబద్ధంగా పక్షపాతం లేకుండా ప్రజలందరికీ న్యాయం చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేసిన ఆయన నేడు తాను తిరుపతికి ఒక మత ప్రతినిధిగా, ప్రచారకునిగా వచ్చానని ప్రకటించుకోవడం, తన స్థాయిని మరచి వ్యవహరించడం, ఒక మత ప్రతినిధిగా వచ్చానని అనడం ద్వారా ఉప ముఖ్యమంత్రి పదవిని అవమానపరచడం తప్పా మరోకటి కాదన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడటం అంటే కులవ్యవస్థను ప్రోత్సహించి మాట్లాడటమే అవుతుందన్నారు. సనాతన ధర్మం అంటే దళితులు, గిరిజనులు, మహిళలపై తరతరాలుగా పెరిగిపోతున్న కులవివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలను ప్రోత్సహించడమే అన్నారు. ఆయన వైఖరి మార్చుకోవాలన్నారు.

లైంగిక వేధింపులను నిరోధించాలి

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే మహిళలపై లైంగిక వేధింపులు నిలుపుదల చేసే విధంగా చట్టం అమలు చేయాలని సిఐటియు ఉపాధ్యక్షురాలు ఇ.చంద్రావతి అన్నారు. శుక్రవారం స్థానిక తాసిల్దార్‌కు ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.లక్ష్మి రాజేశ్వరి, లలిత తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని జగపతినగరంలో రూ.23 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఎంపిపి తోట రవి శుక్రవారం ప్రారంభించారు. జగపతినగరం సర్పంచ్ శ్రీలతా రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎఒ జోకా అమత, టిడిపి మండల అధ్యక్షుడు చంటిబాబు, కుర్ల చిన్నబాబు, ఆళ్ల బాబులు, యల్లపు దొరబాబు, ఆళ్ల శ్రీమన్నారాయణ, కురుమళ్ల చిన్ని, కాళ్ల వెంకటేష్, కందా సత్యానందం, రామకృష్ణ, బలరామ్, సురేష్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు లో 216వ జాతీయ రహదారిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మతి చెందాడు. నగరం ఎస్ ఐ చైతన్య కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మామిడికుదురు మండలం గోగన్నమఠం కు చెందిన కొంబత్తుల శ్రీను(35) క్రేన్ సామగ్రి కోసం కొత్తపేట వెళ్లి మామిడికుదురు నుంచి తాటిపాక వైపు తిరిగి వస్తున్నాడు. ఈ సమయంలో అతని వెనుక నుంచి గుర్తుతెలియని వాహనము ఢీకొట్టింది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి -ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసు కేసు నమోదు చేశారు. వారి వివరాల ప్రకారం మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన సలాది సంధ్యా రాణికి 2015లో యానాం చెందిన సలాది నాగ దుర్గారావుతో వివాహం అయ్యింది. వీరికి ముగ్గురు కుమార్తెలు సంతానం. ఇటీవల కాలంలో భర్త నాగ దుర్గారావు భార్యను అదనపు కట్నం తేవాలంటూ రోజు వేధిస్తున్నాడు. భర్త వేధింపులు భరించలేక సంధ్యారాణి శుక్రవారం పుట్టిల్లు వాడపల్లి వచ్చి పోలీసులను ఆశ్రయించింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామ శివారు శుక్రవారం నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7,200 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

చెక్ బౌన్స్ కేసులో 6 నెలల జైలు

ప్రజాశక్తి -ముమ్మిడివరం

చెక్ బౌన్స్ కేసులో నిందితునికి 6 నెలలు జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ మహమ్మద్ రహంతుల్లా శుక్రవారం తీర్పు వెల్లడించారు. దీనికి సంబంధించిన వివరాల మేరకు మండలంలోని కొమానపల్లి గ్రామానికి చెందిన కోలా వెంకటేశ్వర రావుకు చిప్పలపాలెం చెందిన సరిపల్లి వీర వెంకట సత్య నారాయణ రావు నుండి రూ. 2 లక్షల 50 వేలు డబ్బు తీసుకుని చెల్లని చెక్కు ఇచ్చాడు. దీనిపై సత్యనారాయణ రాజు కోర్టును ఆశ్రయించగా వాదోపవాదనలు విన్న కోర్టు ముద్దాయి వెంకటేశ్వర రావు కు రూ.4లక్షల 50వేలు జరిమానా విధిస్తూ,6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలం లోని మల్లిశాల గ్రామంలో గురువారం రాత్రి జరిగిన రోడ్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఎస్క్మి రఘునాథరావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాతా సత్తిబాబు సెంటర్ నుంచి తిరిగి ఇంటికి వచ్చే సమయంలో జగ్గంపేట నుంచి మల్లిసాల వచ్చే ఆటో వెనుక బలంగా ఢీ కొనడంతో సత్తిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు జగ్గంపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. సత్తిబాబుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

చోరీ కేసులో నలుగురికి జైలు శిక్ష

ప్రజాశక్తి -శంఖవరం

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్లు చోరీ కేసులో నలుగురికి జైలు శిక్ష విధించారు. ఎలక్ట్రికల్ ఎఇ భగవత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్నవరం పోలీసులు కేసు దర్యాప్తు జరిపారు. ముద్దాయిలైన సుంకర సతీష్, కొమిరెడ్డి దుర్గ, నక్క నాగేంద్ర నెల్లూరు లోవరాజుకు జైలు శిక్ష పడినట్టు అన్నవరం ఎస్ఐ హరిబాబు తెలిపారు.

మండల జెఇఇగా సత్య ప్రకాష్

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల జెఇఇగా ఎం.సత్య ప్రకాష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో అభివృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులు సహకారంతో తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సత్య ప్రకాష్ కోరుకొండ మండలం నుంచి బదిలీపై ప్రత్తిపాడు వచ్చారు.

7, 8, 9న అభ్యుదయ గీతాల శిక్షణ

ప్రజాశక్తి -కాకినాడ

ఈ నెల 7, 8, 9 తేదీల్లో కాకినాడ కచేరిపేటలోని యుటిఎఫ్ హోమ్‌లో దేశభక్తి, అభ్యుదయ గీతాల శిక్షణా శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎ.సంజయ్, ఎ.వాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా సెలవుల సందర్భంగా ఈ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులంతా భాగస్వాములు అవ్వాలని ఆయన సూచించారు.

వన్యప్రాణులను సంరక్షించాలని ర్యాలీ

ప్రజాశక్తి - తాళ్లరేవు రూరల్

వన్య ప్రాణి వారోత్సవాల్లో భాగంగా చొల్లంగి టూరిజం నుంచి కొబ్బరిచెట్టు పేట గ్రామం వరకు కోరంగి ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, అటవీ శాఖ అధికారులు స్థానికులతో కలసి శుక్రవారం ర్యాలీ చేపట్టారు. వన్యప్రాణులను సంరక్షించాలని, మడ అడవులను కాపాడాలని నినాదాలు చేశారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, శ్రీ హర్ష, కేసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా

ప్రజాశక్తి -శంఖవరం

అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తామని ఎస్ఐ జి.హరిబాబు అన్నారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన పరిధిలో గల ప్రాంతాల్లో శాంతిభద్రతలు కాపాడుతూనే తన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తామన్నారు.

యానాం వార్తలు

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - యానాం రూరల్

విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలని పలువురు వక్తలు కోరారు. స్థానిక ఎంజిజి ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్సు సంబరాలు సందర్భంగా ఇటీవల నిర్వహించిన పోటీలలోని విజేతలకు బహుమతులను, పుస్తకాలను అందజేశారు. ఈ బహుమతుల ప్రదానోత్సవ సభ ఆనాల వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. సభలో వక్తలు మాట్లాడుతూ శాస్త్రీయ దక్పథంతో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. జెవివి నాయకులు, రేవతి ఫౌండేషన్ అధినేత కె.శ్రీకృష్ణ సాయి విద్యార్థులకు సులువుగా అవగాహన చేసుకునే పద్ధతిని వివరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ చల్లా రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి.సత్యనారాయణ, దంగేటి త్రిమూర్తులు, ఆర్.కృష్ణారావు, దాట్ల దేవదానంరాజు, మోహిబుల్లా ఖాన్, సజిదాభాను, కడియం వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

మత్స్యశాఖ మంత్రితో ఎంఎల్ఎ గొల్లపల్లి చర్చలు

ప్రజాశక్తి - యానాం రూరల్

ఒఎన్‌జిసి సంస్థ ద్వారా యానాంలో ఉన్న మత్స్యకారులకు అందవలసిన రెండో విడత 9 నెలల పరిహారంకు సంబంధించిన సొమ్మును గురువారం ప్రభుత్వ ఖాతాలో ఆ సంస్థ జమ చేసింది. ఈ నేపథ్యంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరి మత్స్యశాఖ మంత్రిని కలిసి ఆయా అంశాలపై చర్చించారు. 5,289 మంది మత్స్యకారులకు 9 నెలల పరిహారం నెలకు రూ.11,500 చొప్పున మొత్తంగా రూ.54 కోట్ల 74 లక్షల 11 వేల మొత్తాన్ని ఒఎన్‌జిసి ప్రభుత్వ ఖాతలో జమ చేసింది.

నిష్కారణంగా విధుల నుంచి కార్మికుని తొలగింపు

ప్రజాశక్తి- తాళ్లరేవు రూరల్

నిష్కారణంగా తనను రాజకీయ కారణాలతో విధుల నుంచి తొలగించారని గాడిమొగ పంచాయతీకి చెందిన కార్మికుడు సంగాడి లోవరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం విలేకరుల వద్ద తన గోడు వినిపించుకున్నాడు. నాలుగేళ్లుగా గాడిమొగ పంచాయతీ పరిధిలోని చిన వలసల ఆర్డబ్ల్యుఎస్ స్కీమ్‌లో బోర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నానని, ఈ నెల ఒకటో తేదీ నుంచి విధుల్లోకి రావద్దని గాడిమొగ పంచాయితీ సర్పంచ్ కామాడి గోవలక్ష్మి భర్త మాతరాజు తనను ఆదేశించినట్లు తెలిపారు. ఇద్దరు చిన్నారులు, భార్య కుటుంబంతో ఇదే ఉద్యోగంపై ఆధారపడి జీవిస్తున్నానని, అర్థాంతరంగా విధుల నుంచి తొలగిస్తే ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశాడు. పంచాయతీలో ఉద్యోగిగా ఉన్నందువల్ల తనకు రావలసిన ఒఎన్‌జిసి మత్స్యకార నష్టపరిహారం రూ.3,20,000 కోల్పోయానన్నాడు. ఇప్పుడు విధుల నుంచి తొలగిస్తే తనకు ఆ పరిహారమైనా ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

ఫొటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం సురక్ష ప్యాలస్‌లో నిర్వహించారు. ఈ కార్యవర్గానికి గౌరవాధ్యక్షునిగా సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్‌ను నియమించారు. అధ్యక్షునిగా పిట్ల శ్రీను, ఉపాధ్యక్షునిగా చోడిపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా అల్లవరపు నాగేశ్వరరావు, ఉప కార్యదర్శిగా కడియాల వినోద్, కోశాధికారిగా సిరిపిన షద్రక్ బాబు ఎన్నికయ్యారు. అందరూ ఐకమత్యంగా అసోసియేషన్‌ను ముందుకు నడిపే విధంగా కృషి చేయాలని కార్యవర్గ సభుయలు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు తోట సూర్య సుబ్బారావు, గౌరవాధ్యక్షుడు పొన్నగంటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖమ్రు, కోశాధికారి పేపకాయల వీరభద్రరావు, వైసిపి నాయకులు రావు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను రూపొందించాలి

ప్రజాశక్తి- అమలాపురం సిటీ

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 కు సంబంధించి నిర్దేశిత అన్ని ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టి ఖచ్చితత్వంతో కూడిన జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ 7నియోజకవర్గాల ఓటర్ల నమోదు అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులను ఆదేశించారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఈ ఆర్ఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సహాయ ఓటర్ నమో దు అధికారులను తోను ప్రత్యేక సంక్షేప్త సవరణ-2025 రివిజన్ కార్యక్రమాలైన ఇంటింటా సర్వే తయారీ అంశాలపై సమీ క్షించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఒ ఎం. వెంకటేశ్వర్లు, నియోజకవర్గాల ఎన్నికల నమోదు అధికారులు జెడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణరావు, డి ఆర్‌డిఎ పీడీ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ఐసిడిఎస్ పీడీ ఎం.ఝాన్సీరాణి, ఆర్‌డిఒలు కె.మాధవి, శ్రీకర్, ఎస్ సుధా సాగర్ పాల్గొ న్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లాలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు దోష రహిత ఓటర్ల జాబితా తయారీలో తమ వంతుగా సహకరించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా జెసి టి.నిషాంతి, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, బిజెపి తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు, సిపిఎం తరపున కారం వెంకటే శ్వరరావు, టిడిపి తరపున వై.జగన్మోహన్, కె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి -ఆత్రేయపురం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

టిడిపికి విజయానికి కారణమైన కార్యకర్తలకు అండగా ఉంటానని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురంలో శుక్రవారం గ్రామంలో పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకట్రాజు అధ్యక్షతన జరిగిన మండల టిడిపి సమావేశంలో సత్యానందరావు, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ పాల్గొన్నారు సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం, మద్దూరి సుబ్బారావు, తోటకూర సుబ్బారాజు, అయినం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట :** టిడిపికి మూల స్తంభాలు కార్యకర్తలేనని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండల టిడిపి అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో మండల టిడిపి స్థాయి సమావేశంలో సత్యానందరావు, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకష్ణ, యువ నాయకులు బండారు సంజీవ్ పాల్గొన్నారు.

'ఒపి'కి వినియోగించే పుస్తకాల బహూకరణ

ప్రజాశక్తి -ముమ్మిడివరం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఇచ్చే ఒపిలకు వినియోగించే పుస్తకాలను దాతలు బహూకరించడం అభినందనీయమని కొత్తలంక పిహెచ్‌సి వైద్యాధికారిణి సిహెచ్.ముఖుంద అన్నారు. కొత్తలంక గ్రామ మాజీ సర్పంచ్ నడిమింటి శ్రీరామచంద్ర మూర్తి భార్య అన్నపూర్ణ జ్ఞాపకార్థం సుమారు 5000 ఒపి పుస్తకాలను శుక్రవారం ఆసుపత్రి నందు వైద్యురాలు ముఖుందకు అందజేశారు. కార్యక్రమంలో సిహెచ్ఒ కృపాభాయ్, ఫార్మసిస్ట్ నక్కా శ్రీనివాస్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

22 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీ

ప్రజాశక్తి -రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో 22 మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు. వివరాలు ఇవి.. సత్యవాడ కార్యదర్శిగా పనిచేస్తున్న గౌతమి పామర్రుకు, హసన్‌బాద కార్యదర్శిగా పనిచేస్తున్న భాస్కర్ లక్ష్మి బాలాంతరం గ్రామానికి, దంగేరు కార్యదర్శి ఎం సత్యనారాయణ కూళ్లకు, బాలాంతరం కార్యదర్శి సుందర్ రాజ్ కొమనాపల్లికి, కె. గంగవరం కార్యదర్శి కెవివి.సత్యనారాయణ దంగేరుకు, వాకతిప్ప కార్యదర్శి శాఖ రామకష్ణ కోటిపల్లికి, వెల్ల కార్యదర్శి రాయుడు ఈశ్వరరావు అంగరకు, ద్రాక్షారామ కార్యదర్శి వెలివేటి సుబ్రహ్మణ్యం వెల్ల గ్రామానికి, యనమదల కార్యదర్శి వెంకట శ్రీనివాస్ నరసరావుపేటకు, నెలపర్తిపాడు కార్యదర్శి నారాయణచార్యులు వేగాయ మ్మపేటకు, జగన్ నాయకులు పాలెం కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి చెల్లూరుకు, కోళ్ల గ్రామ కార్యదర్శి సాయిరాం చెల్లూరుకు, పామర్రు కార్యదర్శి సీతారామయ్య సత్యవాడకు,మాచవరం గ్రామ కార్యదర్శి భీమేశ్వరి ద్రాక్షారామకు, వి.సావరం గ్రామ కార్యదర్శి నారాయణరెడ్డి కొందులపాలెంకు, బ్రహ్మపురి కార్యదర్శి వెంకటేశ్వర్లు వాకతిప్పకు, చెల్లూరుకు చెందిన పి.రాజు నెలపర్తిపాడుకు, తామరపల్లి కార్యదర్శి వరప్రసాద్ పాలతోడుకు, అముజూరు కార్యదర్శి నారాయణరెడ్డి ఉచ్చిలికి, అంగర కార్యదర్శి జయరాజ్ ఎర్రపోతవరానికి, నరసరావుపేట గ్రామ కార్యదర్శి భాస్కరరావు యనమదలకు బదిలీ అయ్యారు.

బ్రెయిన్ డెడ్ వ్యక్తి అవయవాల దానం

ప్రజాశక్తి- కడియం

బ్రెయిన్ డెడ్‌కు గురైన తన భర్త అవయవాలను దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు మండపేటకు చెందిన కళ్యాణ చక్రవర్తి కుటుంబ సభ్యులు. మండపేటకు చెందిన రెడ్డి కళ్యాణచక్రవర్తి(53) ఈ నెల 2న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని కాకినాడ అపోలో ఆసుపత్రికి తరలించారు. ఆమరసటి రోజునే బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అవయవదానం కోసం వారికి తెలియజేయగా అంతటి బాధలోనూ మరొకరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు పెద్ద మనస్సుతో వారు అంగీకరించారు. దీంతో కాకినాడ అపోలో వైద్యులు చక్రవర్తికి ఆపరేషన్ నిర్వహించి పోలీసుల సహకారంతో గ్రీన్ ఛానెల్ ద్వారా అవయవాలను విశాఖపట్నం తరలించారు.

ఎంపిడిఒ శ్రీలలితకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి- సామర్లకోట

సామర్లకోట ఎంపిడిఒగా పని చేసి పెద్దాపురం బదిలీపై వెళుతున్న డి.శ్రీలలితకు శుక్రవారం అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీలలిత అందించిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.చంద్రశేఖరరెడ్డి, ఎంఇఒలు వై.శివరామ కృష్ణయ్య, పి.పుల్లయ్య, మలకల సూర్యారావు పాల్గొన్నారు.

పెద్దాపురంలో పలుచోట్ల అన్నదానాలు

ప్రజాశక్తి -సామర్లకోట

పట్టణంలో పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం సామర్లకోట వ్యాన్ స్టాండ్ వద్ద, స్థానిక పాత పోలీస్ స్టేషన్ సెంటర్లోని వరసిద్ధి వినాయకుని ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఎ చినరాజప్ప పాల్గొని ఆలయాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు అడబాల కుమార స్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, కౌన్సిలర్ బలుసు శ్రీనివాస్, తెలుగు యువత అధ్యక్షులు వల్లూరి దొరబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కూటమి నాయకులు గణపతి పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు రేషన్, పౌష్టికాహారం పంపిణీ చేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎంఎల్‌హెచ్‌పి.నవీన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చల్లా బుజ్జి, కోట అప్పారావు, తలారి వెంకటేశ్వరరావు, రవి, అనిల్, ఎఎన్ఎం, మహిళా పోలీస్, అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

సమస్యలపై ఎంఎల్ఎకు గిరిజనుల వినతి

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

నియోజకవర్గంలో ఎంతోకాలంగా ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు మారినా నియోజకవర్గంలో గిరిజనుల సమస్యలు తీర్చేవారు కరువయ్యారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ రాజాకు శంఖవరం మండలం పోలవరం, డి.మల్లాపురం, వేళంగి, ఆవెల్తి గ్రామాలకు చెందిన గిరిజనులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ రావడం లేదన్నారు. రహదారులన్నీ పూర్తిగా ధ్వంసమై నరకయాతన అనుభవిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కా రానికి కృషి చేస్తానని ఎంఎల్ఎ వారికి హామీ ఇచ్చారు.

ఎంఎల్ఎ సత్యప్రభకు వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు

లింక్ దస్తావేజు పోయినది

బొందిలి గీతా వరలక్ష్మిభాయ్, W/o. రామ్‌ప్రసాద్, డో.నెం. 115-16-273/6, సంతోష్‌నగర్, కోలమూరు, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం. 2638/2017, Dt. 26-07-2017, SRO, పిడింగొయ్యి నెంబరు గల లింక్ దస్తావేజు ది. 25-9-2024వ తేదీన నేను నా ఇంటి నుండి పేపర్ మిల్లు వద్దకు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పేపర్ మిల్లు వద్ద పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

బొందిలి గీతా వరలక్ష్మిభాయ్
డో.నెం. 115-16-273/6, సంతోష్‌నగర్
కోలమూరు, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 99490 85621

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం. - D.no:6-7-21/8, first floor, Sai Complex, Opp.Viveka Junior College, Balaji Road,Tuni

బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 274.06 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, Opp.Zed Labs, R.R.Peta, Eluru. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road, , Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager, p.hemanth kumar 8074656196

దావా సమను ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
O.S. No. 136/2024

వాదులు: విరియాల తిరుమలరావు
ప్రతివాది: పసుపులేటి సుశీల్‌కుమార్
ప్రతివాది:
Pasupuleti Susheel Kumar, S/o. Yogi Raju, resident of D.No. 19-1-322/1, Bank Colony, G-4, Kings Opera, Sainagar, Peddapuram.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీ పయిన వాది అను వారు పై కోర్టులో దావా దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట ది. 23-10-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

వాది తరపున అడ్వకేట్
చావలి కృష్ణారావు, అడ్వకేట్
డో.నెం.9-1-32/ఎ, ప్లీడర్ల వీధి
పెద్దాపురం

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. NO. 5/2024

Between:
తణుకు పోసియ్య ...పిటిషనర్
మరియు
తోట గణపతి మరియు మరో 16 ఇతరులు ...రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు:
1. తోట గణపతి S/o. సుబ్బారావు, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, R/o. గ్రామ పంచాయితీ దగ్గర, లొల్ల గ్రామం, ఆత్రేయపురం మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. -533235
2. తోట రాము, S/o. సూర్యనారాయణ, వయస్సు సుమారు 35 సంవత్సరాలు, R/o. గ్రామ పంచాయితీ దగ్గర, లొల్ల గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. -533235
3. మేర్ల పద్మావతి, W/o. అంజయ్య, వయస్సు సుమారు 40 సంవత్సరాలు, R/o. మావుళ్ళమ్మ గుడి దగ్గర, శ్రీనివాస కాలనీ, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
4. మేర్ల మంగ, W/o. నాగిరాజు, వయస్సు సుమారు 50 సంవత్సరాలు, R/o. మావుళ్లమ్మ గుడి దగ్గర, శ్రీనివాస కాలనీ, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
5. గుండబోగుల రామకృష్ణ, S/o. నాగేశ్వరావు, వయస్సు సుమారు 50 సంవత్సరాలు, R/o. రామాలయ దేవాలయం దగ్గర, కొత్తపాలెం, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
6. గోప మణికంఠ, S/o. వెంకట సత్యనారాయణ, వయస్సు సుమారు 30 సంవత్సరాలు, R/o. రామాలయ దేవాలయం దగ్గర, కొత్తపాలెం, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
7. గోప చిన్న, S/o. మంకాల రావు, వయస్సు సుమారు 45 సంవత్సరాలు, R/o. రామాలయ దేవాలయం దగ్గర, కొత్తపాలెం, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
8. పల్లా సూరిబాబు, S/o. నాగేశ్వరావు, వయస్సు సుమారు 45 సంవత్సరాలు, R/o. రామాలయ దేవాలయం దగ్గర, కొత్తపాలెం, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, 533235
9. వేల్పూరి బుల్లియ్య, S/o. వెంకన్న, వయస్సు సుమారు 29 సంవత్సరాలు, R/o. కొండలమ్మ దేవాలయం దగ్గర, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా,బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
10. వేల్పూరి శ్రీను %ూ/శీ% పోసియ్య వయస్సు సుమారు 45 సంవత్సరాలు, R/o. కొండలమ్మ దేవాలయం దగ్గర, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
11. వేల్పూరి గోపి, S/o. పోసియ్య, వయస్సు సుమారు 42 సంవత్సరాలు, R/o. కొండలమ్మ దేవాలయం దగ్గర, మేర్లపాలెం గ్రామం, ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
12. పువ్వుల సురేష్, S/o. వెంకటేసులు, వయస్సు సుమారు 28 సంవత్సరాలు, R/o. మర్రిచెట్టు దగ్గర, మేర్లపాలెం గ్రామం ఆత్రేయపురం మండలం, డా.బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా 533235
13. కొవ్వూరి సుధాకర్‌రెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, వయస్సు సుమారు 34 సంవత్సరాలు, R/o. షిరిడి సాయిబాబా గుడి దగ్గర, ర్యాలి రోడ్, ఊబలంక గ్రామం, రావులపాలెం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 533223
14. సబ్బెళ్ల లలిత రెడ్డి, S/o. భానుకృష్ణ రెడ్డి, వయస్సు సుమారు 35 సంవత్సరాలు, R/o. షిరిడి సాయిబాబా గుడి దగ్గర, ర్యాలి రోడ్, ఊబలంక గ్రామం, రావులపాలెం మండలం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 533223
15. నడిపిల్లి. చంద్రరాజు, S/o. సత్తి రాజు, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, R/o. అల్లూరి, సీతారామరాజు విగ్రహం దగ్గర, ర్యాలి రోడ్డు, ఊబలంక గ్రామం, రావులపాలెం మండలం డా.బి.ఆర్‌అంబేద్కర్ కోనసీమ జిల్లా 533223
16. వెలగల రామకృష్ణ రెడ్డి, S/o. గంగా రెడ్డి, వయస్సు సుమారు 54 సంవత్సరాలు, R/o. దుర్గమ్మ దేవాలయం ఎదురుగా, రావులపాలెం గ్రామం మరియు మండలం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 533223.
17. కోట నాగ రాజు, S/o. వెంకటరావు, వయస్సు సుమారు 35 సంవత్సరాలు, R/o. అంబేద్కర్ విగ్రహం దగ్గర, ఊబలంక గ్రామం రావులపాలెం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 533223.

పై పిటిషనరూ మీపై శ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఐ.పి 5/2024 గా తనను ఇన్సల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుతూ పీటిషను దాఖలు చేసియున్నాడు దానిపై శ్రీ కోర్టు వారు ఈ పేపరు నందు పబ్లికేసన్ ద్వార నోటీసు ఆర్డర్ వేసియున్నారు కావున పై రెస్పాండెంట్లుకు గాని, మరి ఎవరికయినను అభ్యంతరములు ఉన్న యెడల ది. 17-10-2024 తారీఖున ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీ వాదన స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ వాదనను తెలియజేసుకోవలెను లేనియెడల మీ పరోక్షముగా తీర్మనము చేయబడును.

కొత్తపేట
01-10-2024
కె.రాజారావు, అడ్వకేట్
కొత్తపేట

మహారాజశ్రీ 1వ అదనపు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 33/2023 in
O.S. No. 750/2011

Between:
Gangisetti Vijaya Veera Venkata Surya Satyanarayana @ Chantibabu ...Decree Holder
AND
1. Eeda @ Veedhi Kanaka Durga Prasad (died) and Others ...JDrs

JDr-4: Veedhi Jitendra, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 32 years, D.No. 23-14-4/1B, Subhash Nagar, 42nd Ward, Lalitha Nagar, Ward No. 12, Rajahmundry. ...4th JDr

పై నెంబరు గ్రంథంలో 4వ జెడిఆర్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 15-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు గ్రంథను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బి.శ్రీనివాస్
రాజమండ్రి 04-10-24
అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9701332960

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం
ఐ.పి. నెం. 6/2019

బిట్వీన్:
పల్లా దుర్గయ్య -పిటిషనర్
మరియు
మద్దుల తాతారావు మరియు ఇతరులు -రెస్పాండెంట్స్

టు - 18వ రెస్పాండెంట్:
వాకచర్ల లక్ష్మీదేవి, భర్త: వీర వెంకట సత్యనారాయణ, హిందూ, వయస్సు 48 సం॥లు, గృహిణి, హౌస్ నెం. 175, టౌన్ హాల్ రోడ్డు, మండపేట, కోనసీమ జిల్లా.

పై నెంబరు ఐ.పి. గ్రంథం నందు 18వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన జారీ చేయడం అయినది. కావున మీరు సదరు పై ఐ.పి. గ్రంథంలో ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల ది. 25-10-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు ఐ.పి. గ్రంథం మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

బి.సదాశివరావు
అడ్వకేట్, రాజమహేంద్రవరం
సెల్: 94414 74932

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RAJAMAHENDRAVARAM
E.P.No: 48 of 2023
O.S.No: 703 of 2012

Between:
Pothula Satyanarayana ...Petitioner / D.Hr
AND
Koppala Raja Sekhara Reddy & Others ...Respondent / J.Dr

J.Dr. No.1: Koppula Raja Sekhara Reddy, S/o. Sesha Reddy, Age 52 years, Hindu, R/o.Bhaskar Nagar D/No.9-159, Kadiam.

పై నంబరు E.P గ్రంథంలో 1వ J.Dr.అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 01-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గానా పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథం మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

M.J.DAVIDSON
Advocate, Rajamahendravaram

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
F.D.I.A. No.601/2024
F.D.P. No.6/2022 in
O.S.No. 886/2014

Between:
1. Lingala Vijaya Durga
2. Killamsetty Sai Sailaja
...Petitioners / Deffendants
AND
Bonthu Ramesh Babu and others
...Respondents / Deffendants

1. Bonthu Ramesh Babu, S/o.(late) Suryanarayana, Hindu,57 years, Property, R/o. Door No.2-256, Valasapakala, Vakalapudi Sivaru, Kakinada Mandal, E.G.District.
...1st Respondent / Defendant

పై నంబరు గ్రంథంలో 1వ రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 15-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు గ్రంథం మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Md.M.చిస్తి
అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
MVOP 445/2021

బిట్వీన్:
మల్లుభట్ల కిరణ్‌కుమార్ అనే మల్లుభట్ల నాగసాయి రామ్ కిరణ్ -పిటిషనర్
మరియు
కొండేటి శివకిశోర్ మరియు 3 ఇతరులు -రెస్పాండెంట్స్

To:
R-3: Maruti Insurance Company Ltd., rep. by its Branch Manager, Divisional Office, D.No. 79-2-9/3, Mandavilli Plaza, Tilak Road, Rajamahendravaram, E.g.Dist.,

పై నెంబరు గల పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డర్ వేసినారు. సదరు పిటిషన్ ది. 21-10-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున ఈ వాయిదా తేది ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు మేరకు)

S.N.MURTHY, Advocate
Rajamahendravaram
Cell: 9848357555

In the Court of the Ist Additional Senior Civil Judge, Kakinada
O.S. No. 165/2023

Between:
Sheik Sathar ...Plaintiff
AND
1. Nalam Bhaskara Veerraju
2. Nalam Radha Dhana Lakshmi Tayaru
...Defendants

To:
D-1: Nalam Bhaskara Veerraju, S/o. Sivaram Prasad, Hindu, aged 40 years, Business, D.No. 2-147/3, Satya Nivas Colony, Near Water Tank, Kovvada, Kakinada Rural Mandal, Kakinada.

D-2: Nalam Radha Dhana Lakshmi Tayaru, W/o. Nalam Bhaskara Veerraju, Hindu, aged 37 years, House Wife, D.No. 2-147/3, Satya Nivas Colony, Near Water Tank, Kovvada, Kakinada Rural Mandal, Kakinada.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 9440323951

In the Court of the VI Additional District Judge, Kakinada
F.D.P. No. 9/2020 in
O.S. No. 203/2017

Between:
Sabbella Mohana Murali Venkata Siva Prasada Reddy
...Petitioner/ Plaintiff
AND
1. Dindi Bharathi
2. Dindi Rajesh
3. Smt. Seereddi Tarani
...Respondents/ Defendants

To: Respondents:
1. Dindi Bharathi, W/o. (late) Satyanarayana, Hindu, aged 57 years, House wife, R/o. D.No. 68-9-4, Vidyutnagar, Kakinada.
2. Dindi Rajesh, S/o. (late) Satyanarayana, Hindu, aged 34 years, R/o. D.No. 68-9-4, Vidyutnagar, Kakinada.
3. Smt. Seereddi Tarani, W/o. Naga Ramesh, D/o. (late) Satyanarayana, Hindu, aged 30 years, R/o. D.No. 68-9-4, Vidyutnagar, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో 1 to 3 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపనను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 25-10-2024 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై ఫైనల్ డిక్రీ పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

G.MOHANA MURALI
M.RAJA REDDY
T.VENKATA REDDY
Advocates, Kakinada
Cell: 9441149822